quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక www.quicktodaynews.com

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 260 | శుక్రవారం 14 జూన్ 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8



## పాఠ్యపుస్తకాలు వాపస్

హైదరాబాద్, జూన్ 13 క్విక్ టుడే : పాఠ్య పుస్తకాలు వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. బుధవారం పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు అధికారులు పాఠ్య పుస్తకాలు, వర్క్‌బుక్‌లు పంపిణీ చేశారు. విద్యాశాఖ వీటిలో ముందుమాట మార్చకుండా ముద్రించింది. ఇది వివాదాస్పదం కావడంతో వాటిని వెనక్కి తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చింది.

## టీజీ లాసెట్, పీజీఎల్‌సెట్ 2024 ఫలితాలు విడుదల

హైదరాబాద్,జూన్ 13 క్విక్ టుడే : టీజీ లాసెట్, పీజీఎల్‌సెట్ 2024 ఫలితాలు గురువారం విడుదల అయ్యాయి. మధ్యాహ్నం ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, ఓయూ ఇంచార్జి వీసీ దాన కిశోర్ కలిసి ఫలితాలను విడుదల చేశారు. ఫలితాలలను మిగతా 2వ పేజీలో..

# మహిళాశక్తి క్యాంటీన్లు

### రాష్ట్రంలో ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

### అధికారులతో సీఎస్ శాంతికుమారి సమీక్ష

### ఇతర రాష్ట్రాల క్యాంటీన్ల పనితీరుపై ఆరా



హైదరాబాద్,జూన్ 13, క్విక్ టుడే : సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో 'మహిళా శక్తి క్యాంటీన్ సర్వీస్'లను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో క్యాంటీన్ సర్వీస్‌ల ఏర్పాటుపై గురువారం సచివాలయంలో ఏర్పాటుచేసిన సమీక్షా చేపట్టారు. సమావేశానికి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, ఆరోగ్య శాఖ కమీషనర్ కర్ణన్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ హనుమంత రావు, టూరిజం శాఖ డైరెక్టర్ నిఖిల, టూరిజం కార్పొరేషన్ ఎండీ రమేష్ నాయుడు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు, బస్ స్టాండ్‌లు పారిశ్రామిక ప్రాంతాల్లో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేకంగా క్యాంటీన్‌లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఇప్పటికే,'అన్న' క్యాంటీన్ల పేరుతో కేరళలో, దీదీకా రసోయ్ అనే పేరుతో బెంగాల్‌లో నడుస్తున్న క్యాంటీన్‌ల పనితీరుపై అధ్యయనం చేసినట్లు వివరించారు. రానున్న రెండేళ్లలో కనీసం150 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఈ క్యాంటీన్‌ల నిర్వహణను గ్రామైక్య సంఘాలకు అప్పగించనున్నట్టు తెలిపారు. క్యాంటీన్ నిర్వహణపై ఈ సంఘాలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నట్టు వివరించారు. ఈ క్యాంటీన్‌ల పనితీరు, నిర్వహణ, వీటి ఏర్పాటుకు ఎంత విస్తీర్ణంలో స్థలం అవసరం, వీటి ఏర్పాటుకు రోడ్ మ్యాప్ తదితర అంశాలపై సవివరంగా ప్రణాళికను రూపొందించాల్సింగా గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ కమిషనర్‌ను సీఎస్ ఆదేశించారు.

## సీతారామ ప్రాజెక్టును సందర్శించిన మంత్రులు



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూన్ 13(క్విక్ టుడే): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మవారి పల్లి గ్రామంలోని సీతారామ ప్రాజెక్ట్ ను గురువారం పలువురు మంత్రులు సందర్శించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎంపీలు రఘురాంరెడ్డి, బలరాం నాయక్ తదితరులు సందర్శించారు. 4

## యెడ్యూరప్పకు పోక్సో కోర్టు అరెస్ట్ వారెంట్



బెంగళూరు, జూన్13 : కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బిజెపి నేత బి.ఎస్. యడియూరప్పపై పోక్సో కోర్టు గురువారం అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. సహాయం కోరుతూ తన తల్లితో పాటు వచ్చిన 17 ఏళ్ల బాలికపై యడియూరప్ప లైంగిక వేధింపులకు పాల్పడినట్లు మార్చి 14 కేసు నమోదైన సంగతి తెలిసిందే. అరెస్ట్ వారెంట్ జారీ చేయడంతో .. ఈ కేసును విచారిస్తున్న సిఐడి బిజెపి నేతను అరెస్ట్ చేసే అవకాశం ఉంది. ఆయన ఢిల్లీలో ఉన్నట్లు యడియూరప్ప కార్యాలయం సమాచారమిచ్చింది. ఈ కేసులో బాధితురాలి రిట్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన కర్ణాటక హైకోర్టు ఇప్పటివరకు నిందితుడిని ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించింది. జూన్ 12న విచారణకు హాజరుకావాలని సిఐడి సమన్లు జారీ చేసింది. అయితే తాను జూన్ 17న విచారణకు హాజరవుతానని యడియూరప్ప సమాధానమిచ్చారు. దీంతో అరెస్ట్ వారెంట్ జారీ చేయాల్సిందిగా సిఐడి బెంగళూరు ఫాస్ట్ ట్రాక్ కోర్టు 1ని ఆశ్రయించింది. కోర్టు గురువారం సాయంత్రం నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్‌ను జారీ చేసింది.

## కాళేశ్వరంపై విచారణ వేగవంతం

### హరీష్ రావుకు నోటీసులు ఇచ్చే ప్రతిపాదన



హైదరాబాద్,జూన్ 13, క్విక్ టుడే : కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో బ్యారేజీల నిర్మాణంపై విచారణ ఊపందుకుంది. ఏజెన్సీలను అఫిడవిట్ ఫైల్ చేయమని కాళేశ్వరం కమిషన్ చైర్మన్ చీఫ్ జస్టిస్ చంద్రఘోష్ స్పష్టం చేశారు. ఆ అఫిడవిట్లపై విచారణ కొనసాగుతోందని వివరించారు. టెక్నికల్ అంశాలు సిద్ధమైన తర్వాత ప్రజా ప్రతినిధులకు నోటీసులు ఇస్తామని పేర్కొన్నారు. ఆ తర్వాత భారీ నీటిపారుదల శాఖా మంత్రి, ముఖ్యమంత్రిని విచారణకు పిలుస్తామని వెల్లడించారు. జూలై రెండో వారం లేదంటే ఆ తర్వాత విచారణకు పిలుస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావుకు త్వరలో నోటీసులు అందే అవకాశం ఉంది. ఆ తర్వాత కేసీఆర్‌కు ఇస్తారని తెలుస్తోంది. అంతకుముందు కాళేశ్వరం కమిషన్‌ను హైడ్రాలజీ, నిపుణుల కమిటీ ఇంజనీర్లు కలిశారు. మధ్యంతర నివేదిక రెండు వారాల్లో సమర్పించాలని నిపుణులకు కమిషన్ స్పష్టం చేసింది. పూర్తిస్థాయి నివేదిక వీలయినంత త్వరగా అందజేయాలని రెండు కమిటీల ఇంజనీర్లకు కాళేశ్వరం కమిషన్ సూచించింది. టెక్నికల్ అంశాలకు సంబంధించిన విషయంలో అఫిడవిట్ ÷ల్ చేయాలని నిపుణుల కమిటీలకు కాళేశ్వరం కమిషన్ సూచించింది. త్వరలో మరోసారి ఫీల్డ్ విజిట్ చేస్తామని జస్టిస్ చంద్ర ఘోష్ వివరించారు. ఫిడవిట్ దాఖలు చేసిన ప్రతి ఒక్కరిని బహిరంగ విచారణలో భాగస్వామ్యం చేస్తామని కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్ర ఘోష్ స్పష్టం చేశారు. విజిలెన్స్ రిపోర్ట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కమిషన్ ఇప్పటికే కోరింది. విజిలెన్స్ రిపోర్ట్ అందకపోవడంతో మరోసారి ప్రభుత్వానికి లేఖ రాయనుంది. బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై టెక్నికల్ అంశాలు పూర్తయిన తర్వాత ఆర్థికపర అంశాల మీద కమిషన్ దృష్టిసారించే అవకాశం ఉంది.



## బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు

### మెగా డిఎస్సీ..ల్యాండ్ టైటిలింగ్‌పై మలి సంతకం

### పెన్షన్ 4వేలు పెంచుతూ మరో సంతకం

### ఘనంగా స్వాగతం పలికిన అమరావతి రైతులు

### తిరుమల నుంచి నేరుగా కనకదుర్గ దర్శనం

అమరావతి,జూన్ 13 క్విక్ టుడే : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం 4.41 గంటలకు సచివాలయం మొదటిబ్లాక్‌లోని తన ఛాంబర్‌లో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం హోదాలో సచివాలయానికి వచ్చిన చంద్రబాబుకు వివిధశాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మిగతా 2వ పేజీలో..

## మండలిలో మెజార్టీ కోసం యత్నం

### పట్టు బిగించే పనిలో అధికార కాంగ్రెస్ 5

## కాశ్మీర్‌లో ఉగ్రదాడులపై కేంద్రం సీరియస్

### భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ సమీక్ష

### ఉగ్రమూకలను ఏరేయాలని ఆదేశం



5

## కేసీఆర్‌పై ఈడీ కేసు నమోదు

### గొర్రెల కుంభకోణంలో విచారణ

### మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు



5

## పాఠ్యపుస్తకాల వాపస్ దారుణం

### ముందుమాటలో కేసీఆర్ పేరు ఉంటే తప్పేంటి..?

### డబ్బులు వృథా చేయడం తప్ప మరోటి కాదు..

### ప్రభుత్వ నిర్ణయంపై మండిపడ్డ సబిత, దేశిపతి

హైదరాబాద్,జూన్13 క్విక్ టుడే : తెలుగు పాఠ్యపుస్తకాల్లో కేసీఆర్ పేరుంటే తప్పేంటని మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పక్క రాష్ట్రంలో జగన్ బొమ్మలతో కూడిన కిట్లను పిల్లలకు యధావిధిగా పంపిణీ చేయాలని, ప్రజాధనం వృధా చేయొద్దని మిగతా 2వ పేజీలో..

### ఎంసీఆర్ హెచ్ఆర్డీలో

# సీఎం క్యాంప్ ఆఫీస్

## సీఎం రేవంత్ అనుమతితో కొత్త భవన నిర్మాణం

హైదరాబాద్,జూన్13 క్విక్ టుడే : మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో అధునాతన వసతులతో సీఎం క్యాంప్ ఆఫీసు సిద్ధమవుతోంది. కమాండ్ కంట్రోల్‌లో తొలుత క్యాంప్ ఆఫీస్ చేద్దామనుకున్నా వద్దనుకున్నట్లు సమాచారం. గతంలో మానవవనరుల సంస్థలో క్యాంప్ కార్యాలయం ఉంటుందని ప్రచారం జరగింది. ఈ క్రమంలో కొత్తగా కొన్ని భవనాల నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. ఆరువేల చదరపు అడుగుల విస్తీర్ణంలో జీ ప్లస్ 1 భవనంగా దీనిని నిర్మిస్తున్నారు. మంత్రులు, సీనియర్ అధికారులతో సీఎం అత్యవసర సమావేశాలు నిర్వహించేందుకు వీలుగా ఈ భవనం రూపుదిద్దుకుంటోంది. జీ ప్లస్ 1 ప్లాన్ లో ఈ భవనం నిర్మిస్తున్నారు. ఇందులో సమావేశపు హాలు, నాలుగు సూట్లు, వంటగది ఉంటుంది. తక్కువ నిర్మాణ వ్యయంలో పూర్తి చేయాలన్న ముఖ్యమంత్రి సూచనల మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తూ ఈ క్యాంప్ ఆఫీసును నిర్మింపజేస్తున్నారు. వచ్చే 3-4 నెలల్లో క్యాంపు కార్యాలయం సిద్ధమవుతుందని అధికారులు తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి జూబ్లీ హిల్స్ లోని తన నివాసం నుంచే విధులు నిర్వర్తిస్తున్నారు. అధికారిక, అనధికారిక సమావేశాలు అక్కడే నిర్వహిస్తున్నారు. సచివాలయంలో అధికారులతో రేవంత్ కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. గత కొద్ది రోజులుగా బంజారాహిల్స్ లోని రోడ్ నంబర్ 12లో ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సీఎం సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఇటీవల రుణమాఫీ పథకంపై అధికారులు, మంత్రులతో సీఎం రివ్యూ చేశారు. సీఎం నివాసానికి కేవలం 2 కి.మీ.ల దూరంలోనే ఉన్నందున, కార్యాలయ సమయాల్లో ట్రాఫిక్ నిలిచిపోవాల్సిన అవసరం ఉండదని ఎంసీఆర్‌హెచ్ఆర్డీని క్యాంపు కార్యాలయానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఇన్‌స్టిట్యూట్‌లో హెలిప్యాడ్ కూడా ఉంది, ఇతర ప్రాంతాల నుంచి నేరుగా అక్కడ దిగాలనుకున్నా అదీ ఉపయోగపడుతుందని సీఎం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇంతకుముందు సిఎంలు ఇన్స్టిట్యూట్‌లో గతంలో అనేక సమీక్ష సమావేశాలు నిర్వహించారని, కోవిడ్ -19 మహమ్మారి సమయంలో, కొత్త సచివాలయం నిర్మాణంలో ఉన్నప్పుడు ఈ భవన సముదాయం కీలక సమావేశాలకు ఉపయోగపడింది. ఈ భవనం పూర్తయితే ఎంసీహెచ్ఆర్డీలో సీఎం క్యాంప్ కార్యాలయం కొనసాగుతుంది..

# పాఠ్యపుస్తకాల వాపస్ దారుణం

మొదటి పేజీ తరువాయి..

అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ సీఎం చంద్రబాబు హుందాగా వ్యవహరించారు. ఆయనను చూసి నేర్చుకోవాలని రేవంత్‌కు సబిత చురకలంటించారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు తెలుగు పాఠ్యపుస్తకాల్లో కేసీఆర్ పేరు ఉండడంతో ఆ పుస్తకాలను తిరిగి తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలపై సబిత స్పందించారు. కేసీఆర్ ఫొటో, కేసీఆర్ గుర్తు తొలగించాలనే ఆలోచనను పక్కన పెట్టి పాలనపై దృష్టి పెట్టాలని రేవంత్‌కు సబిత సూచించారు. ఆరు నెలలైనా ఈ ప్రభుత్వం పాలనపై దృష్టి సారించలేదు అనడానికి ఈ వ్యవహారమే ప్రత్యేక నిదర్శనం. తమిళనాడులో స్టాలిన్ ముఖ్యమంత్రి కాగానే జయలలిత ఫొటోతో ఉన్న బుక్స్, బ్యాగ్స్‌ను యధావిధిగా విద్యార్థులకు ఇచ్చి తమ హుందాతనాన్ని చాటుకున్నారు. పక్క రాష్ట్రం సీఎం చంద్రబాబు.. జగన్ బొమ్మతో గల కిట్లను పంపిణీ చేయాలని, ప్రజా ధనం వృధా చేయకండని ఆదేశించి ఎంతో హుందాగా వ్యవహరించారు. మరి మీ హుందాతనం ఎక్కడికి పోయిందని రేవంత్‌ను నిలదీశారు. విద్యార్థులకు ఇచ్చిన బుక్స్‌లో కేసీఆర్ పేరు ఉందని, బుక్స్ వెనక్కి తెప్పించడం, ఆ పేజీలను చింపేయడం, ఆ పేజీలపై మరో పేజీ అతికించడం సమంజసమా..? ఈ అనాలోచిత చర్యల వల్ల ప్రజాధనం వృధా కాదా..? చింపేసిన పేజీల వెనుకాల వందేమాతరం, జనగణమన గేయాలు, ప్రతిజ్ఞలు ఉన్న పట్టింపు లేదా..? కేసీఆర్ మీద కోపంతో జాతీయ గీతాన్ని కూడా అవమానిస్తారా..? ఈ ప్రభుత్వానికి ఇది తగునా..? అని సబిత ప్రశ్నించారు. తాము పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ ఆలస్యంగా అందించే సంస్కృతికి ముగింపు పలికి, ఆరు నెలల ముందు నుంచే ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్లి వాటిని విద్యార్థులకు అందించే ప్రయత్నం చేశామని సబిత గుర్తు చేశారు. తాము ఏటా 23 లక్షల మంది విద్యార్థులకు రూ. 108 కోట్లు వెచ్చించి రెండు జతల యూనిఫామ్స్, రూ. 200 కోట్లు వెచ్చించి 1.90 కోట్ల ఉచిత పుస్తకాలను ముద్రించి సకాలంలో అందించామన్నారు. ఇక రాష్ట్రంలో తొలిసారిగా ఏ ప్రభుత్వం చేయని విధంగా రూ. 34.70 కోట్లతో 11.27 లక్షల మందికి వర్క్ బుక్స్, రూ. 56.24 కోట్లతో 12.30 కోట్ల ఉచిత నోట్ బుక్స్ పంపిణీకి శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. విద్యార్థులందరికీ తాము జూన్ 12వ తేదీనే యూనిఫామ్స్, పుస్తకాలు అందజేశాం. ఈ ఏడాది బుక్స్‌తో పాటు బ్యాగ్స్ ఇవ్వమని కేసీఆర్ ఆదేశంతో విద్యాశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటికైనా హుందాగా ప్రవర్తించండి. పాలన మీద దృష్టి పెట్టమని ఈ ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను అని సబిత పేర్కొన్నారు. ఇకపోతే సీఎం రేవంత్ సర్కార్ సంకుచిత రాజకీయాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు అన్ని తెలుగు పుస్తకాల్లోని ముందుమాటలో కేసీఆర్ పేరుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఓర్వలేకపోతుందన్నారు. ఇప్పటికే విద్యార్థులకు పంపిణీ చేసిన 2 కోట్ల పుస్తకాలను మళ్లీ వెనక్కి తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై దేశపతి శ్రీనివాస్ స్పందించారు. 2014లో కొత్త పుస్తకాలు రూపొందించలేదు.. పాత పుస్తకాలనే కొనసాగించాం. ఒక్క సంవత్సరం పాటు అవే పుస్తకాలను విద్యార్థులు చదువుకున్నారు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఉన్న సిలబస్‌నే చదువుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఎడిటర్లు, సీఎం, విద్యాశాఖ మంత్రి పేర్లు యధావిధిగా ఉన్నాయి. ముందుమాటలో కేసీఆర్ పేరు ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం ఓర్వలేకపోతోంది. దాదాపు 2 కోట్లకు పైగా పుస్తకాలు వాపస్ తెప్పించినట్లు వార్తలు వినిపిస్తున్నాయని దేశపతి పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ ముందుమాట కోసం కొత్త పుస్తకాలను ముద్రించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం తప్ప ఒరిగేదేమీ లేదు. అనవసరపు నిర్ణయాలతో ప్రజా ధనం దుర్వినియోగం చేయొద్దు. ఇప్పుడున్న పుస్తకాలు మార్చే అవకాశం లేదు. మార్చాలంటే కొత్త కమిటీ ఏర్పాటు చేయాలి. ఇప్పటికిప్పుడు కొత్త కమిటీ ఏర్పాటు చేయడానికి సమయం లేదు. వచ్చే ఏడాది పుస్తకాలు మార్చుకోవచ్చు.. అప్పుడు మీ పేర్లు పెట్టుకోవచ్చు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కొంచపు బుద్ధి ఉంది. విగ్రహాలు మార్చుడు, గుర్తులు మార్చుడు అనే ధోరణిలో ఉన్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం సంకుచిత దృక్పథం వల్ల ప్రజా ధనం వృధా అవుతోంది. రేవంత్ రెడ్డి మాకు భేషజాలు లేవని అంటాడు మరి ఆయన చేసేది ఏంటి..? ప్రజాపాలన అంటూనే ప్రతి చిన్న విషయాల్లో కూడా సంకుచిత బుద్ధిని ప్రదర్శిస్తున్నారు అని దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు.

### పగ, ప్రతీకారా

# రాజకీయాలకు పరాకాష్ట

### 24 గంటల కరెంట్ ఇచ్చినందుకు కెసిఆర్‌కు నోటీసులా..?

### సిఎం రేవంత్‌కు దాసోజు బహిరంగ లేఖ



హైదరాబాద్,జూన్ 13 క్విక్ టుడే : పగ ప్రతీకార రాజకీయాల కుయుక్తులకు పరాకాష్టగా సీఎం రేవంత్ రెడ్డి పాలన మారిందని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ అన్నారు. ఆయన పాలన చాలా అధ్వాన్నంగా ఉందని విమర్శించారు. విద్యుత్ లోటుతో సతమతమవుతున్న రాష్ట్రానికి మిగులు విద్యుత్తు అందించి వెలుగులు విరజిమ్మే తెలంగాణగా తీర్చిదిద్దినందుకు కేసీఆర్‌కు సంజాయిషీ నోటీసులు ఇస్తారా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి దాసోజు శ్రవణ్ బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ రైతాంగానికి 24 గంటలు ఉచిత విద్యుత్తు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపినందుకు కేసీఆర్‌కు సంజాయిషీ నోటీసులా అని దాసోజు శ్రవణ్ ప్రశ్నించారు. ప్రతి ఇంటికి, ప్రతి పరిశ్రమకు నిరంతర విద్యుత్తు సరఫరా చేసి, అభివృద్ధికి దారితీసినందుకు కేసీఆర్‌కు సంజాయిషీ నోటీసులా అని నిలదీశారు. ప్రతీకార రాజకీయాలను పక్కనబెట్టి, ప్రజాసంక్షేమం కోసం కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి హితవు పలికారు. గత ప్రభుత్వంలో మాదిరిగా 24 గంటల విద్యుత్తు సరఫరా చేయాలని ప్రజలను డిమాండ్ చేస్తున్నారని దాసోజు శ్రవణ్ తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, అభివృద్ధిని అడ్డుకునే మీ దుష్ప్రయత్నాలను విరమించాలని సూచించారు. కేసీఆర్ నాయకత్వంలో వెలుగులు విరజిమ్మిన రాష్ట్రం, కరెంట్ లోటుతో సతమతమవుతున్న ప్రస్తుత పరిస్థితిని మీ ప్రతీకార రాజకీయాలతో మరింత కష్టతరం చేయడం సరికాదని హితవు పలికారు. హామీల అమలు చేతకాని గుంపు మేస్త్రీగా డివెర్షన్ పాలిటిక్స్ చేస్తూ సంజాయిషీల ప్రతీకార రాజకీయాలకు తెరలేపారని విమర్శించారు. రుణ మాఫీ, రైతు భరోసా, ఉద్యోగాలు, 4 వేల పెన్షన్, నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాలు, మహిళకు 2500 రూపాయలు లాంటి పథకాలు అమలు చేయడం చేతగాక.. కేసీఆర్‌ను బద్నాం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ కుయుక్తులను పక్కనబెట్టి రాష్ట్రాభివృద్ధి కోసం, సంక్షేమం కోసం ఆలోచనలు, కృషిని కేంద్రీకరించాలని సూచించారు. మీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల ఆకాంక్షలను, వారి అభివృద్ధిని అణగదొక్కే ప్రయత్నాలను విరమించాలని హితవు పలికారు.

# బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి..

హామీ మేరకు.. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి మెగా డీఎస్సీ దస్త్రంపై సీఎం మొదటి సంతకం చేశారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు ÷ల్‌పై రెండో సంతకం, సామాజిక పింఛన్లు రూ.4వేలకు పెంపు దస్త్రంపై మూడో సంతకం, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణపై నాలుగు, నైపుణ్య గణనపై ఐదో సంతకం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు సిఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు సచివాలయానికి వెళ్తున్న సీఎం చంద్రబాబుకు అమరావతి రైతులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. దారి పొడవునా పూలు చల్లి మహిళలు హారతులు పట్టారు. సీడ్ యాక్సెస్ రోడ్డు ప్రారంభంలో భారీ పూలదండలతో ఆయనకు స్వాగతం పలికారు. వారిని చూసిన చంద్రబాబు తన కాన్వాయ్ నుంచి దిగి రైతులకు అభివాదం చేశారు. వారితో ఆప్యాయంగా మాట్లాడారు. సీఎం చంద్రబాబు ప్రయాణించే రోడ్డుమార్గం మొత్తం అమరావతి రైతులు పూలతో నింపేశారు. సీడ్ యాక్సెస్, మందడం, వెలగపూడి రోడ్ల మీదుగా సచివాలయం వరకు రకరకాల పూలతో రహదారులు నిండిపోయాయి. ఐదేళ్ల తర్వాత అమరావతి అభివృద్ధికి అడుగులు పడనుండడంతో చిన్న, పెద్ద, కులం, మతం తేడా లేకుండా స్వాగతం పలికారు. పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొనడంతో మందడంలో భారీ జన సందోహం నెలకొంది. పెద్దఎత్తున బాణసంచా కాలుస్తూ చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. అంతకుముందు చంద్రబాబు విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ఇంద్రకీలాద్రికి చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. తిరుమల పర్యటన ముగించుకొని ఇంద్రకీలాద్రికి చేరుకున్న సీఎంకు దేవాదాయ శాఖ కమిషనర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, ఆలయ ఈవో ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## టీజీ లాసెట్, పీజీఎల్‌సెట్ 2024 ఫలితాలు విడుదల

మొదటి పేజీ తరువాయి..

వెబ్‌సైట్ లింక్÷-లో అందుబాటులో ఉంచారు. లాసెట్, పీజీఎల్‌సెట్‌కు కలిపి 20,268 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 29,258 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాసెట్ ఫలితాల్లో 72.66 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. జూన్ 3వ తేదీన టీఎస్ లాసెట్ పరీక్షలను నిర్వహించారు. ఉదయం 9 నుంచి 10.30 వరకు మొదటి సెషన్ జరిగింది. ఇక మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల వరకు రెండో సెషన్, సాయంత్రం 4 నుంచి 5.30 గంటల వరకు మూడో సెషన్ పరీక్షను నిర్వహించారు.






### నీట్ కుంభకోణంపై

# సుప్రీం పర్యవేక్షణలో దర్యాప్తు

### కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే డిమాండ్



న్యూఢిల్లీ, జూన్13 : నీట్ కుంభకోణంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని కాంగ్రెస్ గురువారం మరోసారి డిమాండ్ చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ (ఎన్‌టిఎ) డైరెక్టర్ జనరల్‌ని తొలగించాలని పునరుద్ఘాటించింది. ఈ అంశంపై దేశ ప్రజల్లో ఉన్న ఆగ్రహం పార్లమెంటులో కూడా ప్రతిధ్వనిస్తుందని కాంగ్రెస్ హెచ్చరించింది. నీట్ పరీక్ష వివాదంపై విచారణ చేపట్టాలన్న దేశవ్యాప్త డిమాండ్‌పై మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాధ్యతా రాహిత్యం మరియు అవివేకమని మండిపడింది. గ్రేస్ మార్కులు ఒక్కటే సమస్య కాదని, నీట్ పరీక్షల్లో రిగ్గింగ్ జరిగిందని, ప్రశ్నాపత్రం లీకైందని, అవినీతి జరిగిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వ చర్యల కారణంగా 24 లక్షల మంది నీట్ అభ్యర్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా మోడీ ప్రభుత్వం రిగ్గింగ్, పేపర్ లీక్‌లతో కోట్లాది మంది యువకుల భవిష్యత్తును నాశనం చేసిందని మండిపడ్డారు. ఎగ్జామ్ సెంటర్, కోచింగ్ సెంటర్‌ల మధ్య సంబంధం ఏర్పడిందని, దీంతో నగదు చెల్లించు, ప్రశ్నాపత్రం తీసుకో అనే గేమ్ ఆడుతున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం తన చర్యల పరిణామాలను ఎన్‌టిఎ భుజాలపై పడేసి, బాధ్యతల నుండి తప్పించుకోలేదని అన్నారు. నీట్ కుంభకోణంపై సిబిఐ దర్యాప్తు జరపాలని ఉద్ఘాటించారు. ఒకవేళ సిబిఐ విచారణకు మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేకపోతే , సుప్రీంకోర్టు పర్యవేక్షణలో న్యాయమైన విచారణ జరిపించాలన్న కాంగ్రెస్ డిమాండ్‌కు కట్టుబడి ఉండాలని ఖర్గే పునరుద్ఘాటించారు.

### ఇమేజ్ కాపడుకునేందుకు

# మోదీ యత్నం

### మోడీ జి-7 సదస్సుకు వెళ్లడంపై జైరామ్ విమర్శలు

న్యూఢిల్లీ,జూన్13 : మసకబారిన తన అంతర్జాతీయ ఇమేజ్‌ను కాపాడుకునేందుకే ప్రధాని నరేంద్రమోడీ జి7 సదస్సుకు హాజరవుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ విమర్శించారు. జి 7 సదస్సుకు గతంలో 2007లో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ వెళ్లిన విషయాన్ని జైరాం రమేష్ ఈసందర్భంగా ప్రస్తావించారు. అప్పటి మన్మోహన్ సింగ్ సదస్సుకి వెళ్లి కొత్త కొత్త ఫార్ములాలతో చరిత్ర సృష్టిస్తే.. ఇప్పుడు ప్రధాని కేవలం అంతర్జాతీయంగా మసకబారుతున్న తన ఇమేజ్‌ని కాపాడుకోవడానికే నని వెళ్లారని జైరాం రమేష్ అన్నారు. ఈమేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'జి7 సదస్సు 1970ల నుండి జరుగుతోంది. 1997-2014 మధ్య రష్యా కూడా సభ్య దేశంగా ఉంది. 2003 నుండి భారత్, చైనా, బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా దేశాలను జి7 సమ్మిట్‌లకు ఆహ్వానిస్తున్నారు. 2007లో జరిగిన జి7 సమ్మిట్‌లో ప్రపంచ వాతావరణ మార్పులపై అప్పటి భారత ప్రధాని మన్మోహన్‌సింగ్, జర్మన్ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్ 'సింగ్-మెర్కెల్ ఫార్ములా'ను సమర్పించారు. ఈ ఫార్ములాను ప్రవేశపెట్టి వీరిద్దరూ చరిత్ర సృష్టించారు. నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ విషయ పరిజ్ఞానంతో గ్లోబల్ సౌత్ వాణిని వినిపించే నేతగా ఎదిగారు. కానీ మోడీలా సొంత డబ్బా కొట్టుకోవడం ద్వారా కాదని మోడీని ఎద్దేవా చేశారు. కేవలం తన అంతర్జాతీయ ప్రతిష్టను మెరుగుపరుచుకుందుకు జి7 సదస్సుకు వెళుతున్న మోడీ నుంచి ఈ ఘన చరిత్రను ఆయన అంగీకరిస్తాడాని ఆశించలేము.' అని రమేష్ తన పోస్టులో పేర్కొన్నారు.




## యారో ఏజెన్సీ ద్వారా అర్హత లేని వారికి ఉద్యోగాలు

### పోస్టుల భర్తీకి భారీగా ముడుపులు

### విద్యార్థి సంఘం నేత కోటా శివశంకర్ ఆరోపణ



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూన్ 13(క్విక్ టుడే): ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆసుపత్రిలో యారో ఏజెన్సీ ద్వారా అర్హత లేని వారికి ఉద్యోగాలను కట్టబెడుతూ వారి వద్ద నుండి భారీగా ముడుపులు దండుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆరోపించారు. ఎటువంటి నోటిఫికేషన్లు లేకుండా యారో ఏజెన్సీ అడ్డగోలుగా అర్హత లేని వారిని ఉద్యోగాలు ఇవ్వడం దారుణం అన్నారు. అంతేకాకుండా భర్తీకి సంబంధించిన ఆర్డర్ కాపీలు గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ కి పంపిస్తే సూపర్డెంట్ వీళ్ళకి ఎటువంటి అర్హత లేదని స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. థియేటర్ అసిస్టెంట్ పోస్టులు వార్డ్ బాయ్ తదితర పోస్టులను రిటర్న్ రిటర్న్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా డిఎంవి నాలుగు ఎలక్ట్రిషన్ పోస్టులు పంపితే 6 ఎలక్ట్రిషన్ పోస్టులను నింపుకున్నారని వీళ్ళకి జీతాలు ఎవరు ఇస్తారని ప్రశ్నించారు. ఇలా అడ్డగోలుగా అక్రమంగా లక్షల రూపాయలు వసూలు చేసి ఆర్డర్ కాపీలు ఇస్తున్న యారో ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొందరు దొంగ సర్టిఫికెట్లు ఉపాధి పొందడం జరిగిందని పేర్కొన్నారు. అవినీతి అక్రమాలతో ముందుకు పోతున్న యారో ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ఏజెన్సీ పై చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష పోరుబాటకు పూనుకోవాల్సి ఉంటుందని కోట శివశంకర్ హెచ్చరించారు.

## మంచితనానికి నిదర్శనం డాక్టర్ లక్ష్మణరావు

### ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూన్ 13(క్విక్ టుడే) : కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ లక్ష్మణరావు మంచితనానికి నిదర్శనమని ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ కితాబిచ్చారు. గురువారం ఆచార్య డాక్టర్ మద్దెల శివ కుమార్ తన బృందంతో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ కి వెళ్లి ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మణరావు తో పాటు ఆయన సతీమణి కల్పనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల మాట్లాడుతూ డాక్టర్ లక్ష్మణరావు ఎంతో సౌమ్యుడు అభ్యుదయ వాదని పేర్కొన్నారు. ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతోపాటు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జోసఫ్ రవికుమార్, సంఘ రాష్ట్ర ఆర్గనైజర్ స్టీవెన్ లాజరస్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులు హరిబాబు యాదవ్ మృతి

### నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.





పినపాక జూన్ 13, క్విక్ టు డే న్యూస్ : మణుగూరు పట్టణంలోని సుందరయ్య నగర్ ప్రాంతానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ చెన్నుపాటి లారీ ట్రాన్స్పోర్ట్ హరిబాబు యాదవ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మరణించారు. మరణించిన వార్త తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం హరిబాబు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు వెంట ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే బంగారు భవిష్యత్తు

### విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### విద్యార్థులంతా బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలి

### పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



పీర్జాదిగూడ, క్విక్ టుడే న్యూస్ : విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలల పునః ప్రారంభ సందర్భంగా మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరై విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, యూనిఫార్మ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ...విద్యార్థులు బాగా చదువుకోవడానికి ప్రభుత్వం అన్నిరకాల వసతులు కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, నాణ్యతతో కూడిన విద్యను అందిస్తోంది కాబట్టి గతంలో కంటే నేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో గతంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా డిజిటల్ క్లాస్ రూమ్స్,మరుగుదొడ్లు, డ్రింకింగ్ వాటర్ సౌకర్యం మొదలైన అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో అదనపు తరగతి గదులు నిర్మాణం చేయడంతో పాటు పారిశుధ్య నిర్వహణ మున్సిపల్ సిబ్బంది ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు.ద

**విద్యతోనే మంచి భవిష్యత్..**

విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్యను పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బచ్చ రాజు,మధుసూదన్ రెడ్డి,ఏంపల్ల అనంత్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, జావీద్ ఖాన్,ప్రధానోపాధ్యాయులు సత్యపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ చమన్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి

### తారు రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలను చేపట్టాలి

### రాజీవ్ గాంధీ కాలనీలో సింగరేణి మంచినీటిని ఏర్పాటు చేయాలి

### సింగరేణి జిఎంకి వినతి పత్రం అందించిన సిపిఐ కౌన్సిలర్ల బృందం



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూన్ 13(క్విక్ టుడే): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కార్మిక ప్రాంతమైన రామవరం మున్సిపాలిటీ పరిధిలో సింగరేణి ఆధ్వర్యంలో తారు రోడ్లకి డ్రైనేజీలకి టెండర్లు పిలిచినప్పటికీ పనుల్లో జాప్యం జరుగుతుందని ఆ పనులను వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తూ సిపిఐ కౌన్సిలర్ల ప్రతినిధి బృందం సింగరేణి జిఎం శాలెం రాజుకు గురువారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామవరం ప్రాంతంలో తారు రోడ్ల నిర్మాణానికి సుమారు కోటి 30 లక్షలు రూపాయలు కేటాయించి టెండర్లు పిలిచి రెండు సంవత్సరాలు దాటుతున్నప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించడం లేదని తక్షణమే పాత టెండర్లను రద్దుచేసి కొత్త టెండర్లను పిలిచి తారు రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఎప్పుడో వేసిన తారు రోడ్లు గుంటలమయంగా మారి కార్మిక ప్రాంత ప్రజలు పాదచారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నెహ్రూబస్తీ నాగయ్య గడ్డ పంజాబ్ గడ్డ వనం దాస్ గడ్డ తదితర ప్రాంతాల్లో సింగరేణి క్వార్టర్ లో నీళ్ల బయటకు పోయే సైడ్ డ్రైనేజీలు లేక కార్మికులు ఇంట్లోనే ఇంకుడు గుంటలు తీసుకొని మురికి వాసనతో జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. గత రెండు సంవత్సరాల క్రితం కాలువలకు కూడా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించక సైడ్ డ్రైనేజీల నిర్మాణం జరగలేదని తక్షణమే సైడ్ కాలువల నిర్మాణానికి టెండర్స్ పిలిచి కాలువల నిర్మాణం చేపట్టాలని అలాగే రామవరం ప్రాంతంలోని శిథిలావస్థలో ఉన్న సింగరేణి కాలువల మరమ్మతులు చేపట్టాలని జీఎంకి విన్నవించారు. అంబేద్కర్ చమన్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యానికి దోహదపడాలని కోరారు. గత 14 సంవత్సరాల క్రితం ఏరియా నుండి తరలించబడ్డ బాధితులకు నాగయ్యగడ్డ రాజీవ్ గాంధీ కాలనీలో గృహాలు ఏర్పాటు చేసుకున్న గృహవాసులకు సింగరేణి మంచినీళ్లు అందించి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన జిఎం సంబంధిత సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. జిఎం కి వినతి పత్రం ఇచ్చిన వారిలో వార్డుల కౌన్సిలర్లు కంచర్ల జములయ్య మునిగడప పద్మ భూక్య శ్రీనివాస్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# సీతారామ ప్రాజెక్టును సందర్శించిన మంత్రులు



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూన్ 13(క్విక్ టుడే): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మవారి పల్లి గ్రామంలోని సీతారామ ప్రాజెక్ట్ ను గురువారం పలువురు మంత్రులు సందర్శించారు. సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేసే చర్యల్లో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఎంపీలు రఘురాంరెడ్డి బలరాం నాయక్ తదితరులు సందర్శించి సంబంధిత అధికారులను ప్రాజెక్టు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రులు రాక సందర్భంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తదితరులు స్వాగతం పలికారు.





# జీనో మ్ వ్యాలిని సందర్శించిన ట్రైనీ కలెక్టర్లు





మేడ్చల్ కలెక్టరేట్, క్విక్ టుడే న్యూస్ : తెలంగాణ రాష్ట్రానికి కేటాయించబడిన 2023 బ్యాచ్ కు చెందిన ఏడు మంది ట్రైనీ ఐ.ఏ.ఎస్ లకు శిక్షణలో భాగంగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శశాంక్ గోయల్, ఐఏఎస్ గారి ఆదేశాల మేరకు గురువారం జీనో మ్ వ్యాలిని ట్రైనీ కలెక్టర్లు సందర్శించారు. అక్కడ బయోలాజికల్ ఈ లిమిటెడ్ సెజ్ యూనిట్ కు సంబంధించిన సైంటిస్టులను వివిధ రకాల వ్యాక్సిన్ల తయారీ విధానాన్ని సైంటిస్టులు ట్రైనీ కలెక్టర్లకు వివరించారు. ఇండియన్ మెడికల్ సైన్స్ ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యతతో కూడిన వ్యాక్సిన్లను అందజేస్తున్నందుకు సైంటిస్టులను ట్రైనీ ఐఏఎస్ లు అభినందించారు. అనంతరం మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ ను సందర్శించి వివిధ పాలన అంశాలకు సంబంధించిన సూచనలను ట్రైనీ కలెక్టర్లకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ వివరించారు.తదుపరి అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి నోడల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ వెంకట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు రైల్వే స్టేషన్ రోడ్డుకు వీధిలైట్లు వేయించండి

**ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఏరియా ఇంజనీర్ నర్సిరెడ్డి కి వినతి పత్రం అందజేత**



పినపాక జూన్ 13, క్విక్ టు డే న్యూస్ : కూనవరం రైల్వే గేట్ నుండి మణుగూరు రైల్వే స్టేషన్ వరకు వీధిలైట్లు వేయించాలని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో గురువారం నాడు ఏరియా ఇంజనీర్ ఎం నర్సిరెడ్డి కి వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ రైల్వే స్టేషన్ రోడ్డులో వీధిలైట్లు వెలగకపోవటంతో రైల్వే స్టేషన్ కి వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైలు ప్రణికులతోపాటు ఇదే రోడ్ లో రాత్రి వేళల్లో ప్రయాణించే సింగరేణి పునరావాస న్యూ పద్మగూడెం మరియు రాయన్న పేట గిరిజనులు రాత్రి వేళలో గారికి అడ్డంగా పాములు తేళ్లు రోడ్డుమీద పారుతా ఉంటే భయపడుతున్నారని తెలిపారు. వీధిలైట్ల ఏర్పాటుతోపాటు ఆకతాయిలు వాటిని పగలగొట్టకుండా తగు జాగ్రత్తల తో వీధిలైట్ల నిర్మాణం చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు ఏ మంగీలాల్ పాల్గొన్నారు.ద

# మండలంలోని ప్రతి సమస్యలు తీర్చి అభివృద్ధికి కృషి చేస్తా



ఘట్కేసర్, క్విక్ టుడే న్యూస్ : మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ చౌదరిగుడా గ్రామంలో రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాలలో పలు సమస్యలు పరిష్కరించడానికి గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రజలతో చర్చించి సమస్యలను వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల దగ్గర ప్రమాదం పొంచి ఉన్నదని సొంత నిధులతో రోడ్డుపై స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేస్తామని. గ్రామాలలో త్రాగునీరు సాగునీరు, డ్రైనేజీ, కోతుల కుక్కల బెడద, రోడ్డు మరమ్మత్తులు సమస్యలు తీర్చి మండల అభివృద్ధికి పాటుపడతామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పులకంటి భాస్కర్ రెడ్డి గ్రామ కార్యదర్శి శశి కుమార్, గ్రామ పెద్దలు గ్రామ యువత, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్కు స్థలాన్ని పార్కింగ్‌కు మింగేశారా..?

## దర్జాగా సూచిక బోర్డు తొలగించి వాహనాల పార్కింగ్

## భరత్‌పురి కాలనీలోని పార్కు స్థలంపై కన్నేసింది ఎవరు..?

## అధికారుల పర్యవేక్షణ లోపంపై పలు అనుమానాలు




పీర్జాదిగూడ, క్విక్ టుడే న్యూస్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ హైవేకు అతి సమీపంలో ఉన్న పార్కు స్థలం అన్యాక్రాంతమైందా అనే సందేహం వ్యక్తమవుతోంది. మేడిపల్లి భరత్ పురి కాలనీలోని ఎస్ వి ఎం గ్రాండ్ హోటల్ వెనుక వైపు ఉన్న సర్వే నెంబర్ 42 లో1979లో లేఅవుట్ చేశారు. బావి పూడ్చిన స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. గతంలో ఈ స్థలం లో పార్క్ స్థలం సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. కాలక్రమేన మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడ్డాక అమాంతం భూముల విలువ పెరగడంతో పార్కు స్థలాలపై కొందరి కన్ను పడింది. ఈ పార్కు స్థలంలో ప్రస్తుతం యథేచ్ఛగా వాహనాల పార్కింగ్‌కు వినియోగిస్తున్నారు.

పీర్జాదిగూడలో పాలకమండలి ఏర్పాటు కాకముందు ఇక్కడ పంచాయతీ సెక్రటరీ పేరుతో పార్క్ స్థలం అని బోర్డు ఏర్పాటు చేసి



ఉంది. అయితే ఇటీవల కాలంలో ఈ బోర్డు మాయమైంది. సూచిక బోర్డు మాయమై ఈ స్థలంలో ఇప్పుడు కార్లు, ఇతర వాహనాల పార్కింగ్ కోసం వాడుకోవడంపై పలు అనుమానాలు తావిస్తుంది. ఈ స్థలాన్ని కొద్ది రోజుల్లో కబ్జా చేసే యత్నం జరుగే అవకాశం లేకపోలేదనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. లేఅవుట్ చేసినప్పుడు,పార్కు స్థలాన్ని మున్సిపల్ అధికారులు రక్షించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కోట్లాది రూపాయల విలువైన ఈ స్థలంలో బోర్డు తొలగించడంతో ఎవరైనా దీనిని ఆక్రమించేందుకు యత్నిస్తున్నారేమోననే స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ స్థలాన్ని అధికారులు కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. వెంటనే ఈ స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ఇతరుల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని వేడుకుంటున్నారు.

# బృహత్తర ప్రణాళికలతో పీర్జాదిగూడ అభివృద్ధి

## దేశంలోని అత్యున్నత నగరాలతో పోటీ పడుతుందని కితాబు

## కర్ణాటక 5వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ డా. సి. నారాయణ స్వామి



పీర్జాదిగూడ, క్విక్ టుడే న్యూస్ : పట్టణ స్థానిక సంస్థలు, పంచాయత్ రాజ్ సంస్థల ఆర్థిక స్థితిగతులను సమీక్ష, విభజన వనరుల కేటాయింపుపై ఏర్పాటు చేసిన కర్ణాటక 5వ ఫైనాన్స్ కమీషన్ బృందం సభ్యులు గురువారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించారు. వీరికి మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమిషనర్ త్రిళేశ్వర్ రావు పూలమొక్కను అందజేసి స్వాగతం పలికి అనంతరం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రధానంగా పీర్జాదిగూడలో సమీకృత



వైకుంతదామం, మినీ ట్యాంక్ బండ్, సమీకృత వ్యర్థ పదార్థాల శుద్ధీకరణ పార్కు, ఎఫ్ఎసీపీ, సెట్విన్ సెంటర్, ఎనిమల్ భర్త్ కంట్రోల్ సెంటర్, బస్తీ దావాఖాన తడి, పొడి చెత్త వేరు చేస్తున్న పద్దతులను వివరించారు. అభివృద్ధిలో దేశంలోని అత్యన్నత స్థాయి నగరాలతో పీర్జాదిగూడ పోటీ పడుతుందని కర్ణాటక 5వ ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ డా. సి. నారాయణ స్వామి కితాబు ఇచ్చారు.అనంతరం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు చాయ చిత్రాలతో కూడిన కాఫీ టేబుల్ బుక్ ను సభ్యులకు అందజేశారు. కర్ణాటక 5వ ఆర్థిక సంగం కేంద్రం ప్రభుత్వానికి చేయనున్న సిఫార్సుల ప్రతిని మేయర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మొహమ్మద్ సనాహుల్లా ఐఏఎస్ (రిటైర్డ్) , ఆర్ ఎస్ ఫోండే, కంట్రోలర్ (రిటైర్డ్) స్టేట్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్, వాహబ్ ఖాన్, ఈఎంఓఎస్‌డీ, టీఎస్ జాయింట్ సెక్రటరీ శర్మ, ఆర్ఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ బిక్షపతి, జేఏఓ కె. సుమలత, టీపీఓ షేక్ అలీ పాషా, ఐటీసీ చీఫ్ మేనేజర్ ఉమాకాంత్, ఎంఏఆర్ఐ ప్రాజెక్ట్ మేనేజర్ సుధా పోలేని తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

చెన్నూర్, జూన్ 13. క్విక్ టుడే న్యూస్ : అధికారంలో ఉన్న, లేకున్నా, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుంది. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నది.చెన్నూరు నియోజకవర్గం, క్యాతనపల్లి మున్సిపాలిటీ అమరవాది గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నంది వెంకటస్వామి ఇటీవల పాముకాటుకు గురై స్వర్గస్తులవగా వారి కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందించడం జరిగినది. మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు %ం% చెన్నూర్ మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ ప్రత్యేక చొరవ చూపి త్వరితగతిన రెండు లక్షల రూపాయల చెక్కును అందించేలా కృషి చేశారు.బాల్క సుమన్ ఆదేశాల మేరకు టౌన్ ప్రెసిడెంట్ కంభగోని సుదర్శన్ గౌడ్ మరియు స్థానిక 5వ వార్డు కౌన్సిలర్ జిలకర మహేష్ మృతుడి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు స్వయంగా చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కౌన్సిలర్ జాడి శ్రీనివాస్, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



టైమ్ టుడే

The New Generation Telugu Daily

శుక్రవారం 14 జూన్ 2024




## మండలంలోని ప్రతి సమస్యలు తీర్చి అభివృద్ధికి కృషి చేస్తా



ఘట్కేసర్(టైమ్‌టుడే) : మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ చౌదరిగుడా గ్రామంలో రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాలలో పలు సమస్యలు పరిష్కరించడానికి గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రజలతో చర్చించి సమస్యలను వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల దగ్గర ప్రమాదం పొంచి ఉన్నదని సొంత నిధులతో రోడ్డుపై స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేస్తామని. గ్రామాలలో త్రాగునీరు సాగునీరు, డ్రైనేజీ, కోతుల కుక్కల బెడద, రోడ్డు మరమ్మత్తులు సమస్యలు తీర్చి మండల అభివృద్ధికి పాటుపడతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పులకంటి భాస్కర్ రెడ్డి గ్రామ కార్యదర్శి శశి కుమార్, గ్రామ పెద్దలు గ్రామ యువత, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ యూనిఫామ్స్ పంపిణీ



మేడిపల్లి(టైమ్‌టుడే): మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేసవి సెలవులు అనంతరం పునఃప్రారంభం ఐన సందర్భం గా గురువారం విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్, యూనిఫాంలను మేయర్ జక్క వెంకట్ రెడ్డి ,స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బచ్చరాజు, మధుసూదన్ రెడ్డి,అనంత రెడ్డి ,నగర ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, జావిద్ ఖాన్, తిరుమలేష్, రాజు, యాదయ్య, మల్లారెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



మేడిపల్లి(టైమ్‌టుడే): బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలల పుణః ప్రారంభం సందర్భంగా మేడిపల్లి జిల్లా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి తో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జావిద్ ఖాన్ విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు పాఠ్య పుస్తకాలు యూనిఫార్మ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జావీద్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించిందని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు చదివించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగతి బాటలో ప్రభుత్వ పాఠశాలలు



మేడిపల్లి (టైమ్‌టుడే): ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యతోపాటు మౌలిక వసతులు కల్పించడంతో తల్లిదండ్రులు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో అధిక శాతం చేరుస్తున్నారని పీర్జాదిగూడ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ అన్నారు.. గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా పీర్జాదిగూడ జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్ భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, సుభాష్ నాయక్, కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి యాచారం మహేష్ గౌడ కుమార్ లు పాల్గొని విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

### అన్యాక్రాంతమవుతున్న పార్కు స్థలాల వెనుక

# సూత్రధారి ఎవరు..?

- పార్క్ స్థలంలో బోర్డు తొలగించి వాహనాల పార్కింగ్
- సర్వే నెం. 42 లోని భరత్ పూరి కాలనీలో పార్క్ స్థలం ఉన్నట్టా... లేనట్టా...?
- మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ కొరబడడంతో మాయమవుతున్న పార్కులు







పీర్జాదిగూడ(టైమ్‌టుడే): మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ హైవే లోని మేడిపల్లి భరత్ పురి కాలనీ (ఎస్ వి ఎం గ్రాండ్ హొటల్ వెనుక ) సర్వే నెంబర్ 42 లో1979 చేసిన లేఅవుట్ లోని బావి పూడ్చి స్థలాన్ని పార్కు కింద కేటాయించిన స్థలం లో పార్క్ స్థలం సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. కాలక్రమేన మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడ్డాక అమాంతం భూముల విలువ పెరగడంతో పార్కు స్థలాలపై భూ బకాసురుల కన్నుబడి రాత్రికి రాత్రే మాయమవుతున్నాయని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్కు స్థలాల కబ్జాలపై పలుమార్లు పత్రికలలో వార్తలు వచ్చిన, ప్రత్యక్షంగా మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఏదో నాలుగు మాటలు చెప్పి హడాఉడి చేసి విషయాన్ని పక్కన పెట్టడంతో కార్పొరేషన్ లోని పలు పార్కులు కబ్జాదారులు దర్జాగా అమ్మేసుకోవడం మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం నిదర్శనంగా నిలుస్తున్నాయి.

పార్క్ స్థలాల కబ్జాలకు...రాజకీయ దళారుల అండ...!

పీర్జాదిగూడలో పాలకమండలి ఏర్పాటు కాకముందు ఇక్కడ పంచాయతీ సెక్రటరీ పేరుతో పార్క్ స్థలం అని బోర్డు ఏర్పాటు చేసి ఉంది. అయితే ఇటీవల కాలంలో ఈ బోర్డు మాయమైంది. సూచిక బోర్డు మాయమై ఈ స్థలంలో ఇప్పుడు కార్లు, ఇతర వాహనాల పార్కింగ్ కోసం వాడుకోవడంపై పలు అనుమానాలు తావిస్తుంది. ఈ స్థలాన్ని కొద్ది రోజుల్లో కబ్జా చేసే యత్నం జరుగే అవకాశం లేకపోలేదనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. లేఅవుట్ చేసినప్పుడు,పార్కు స్థలాన్ని మున్సిపల్ అధికారులు రక్షించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కోట్లాది రూపాయల విలువైన ఈ స్థలంలో బోర్డు తొలగించడంతో ఎవరైనా దీనిని ఆక్రమించేందుకు యత్నిస్తున్నారేమోననే స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ స్థలాన్ని అధికారులు కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. వెంటనే ఈ స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ఇతరుల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని వేడుకుంటున్నారు.



## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### మేయర్ జక్క వెంకట్ రెడ్డి



పీర్జాదిగూడ(టైమ్‌టుడే): విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులంతా బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు. గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలల పునః ప్రారంభ సందర్భంగా మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరై విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, యూనిఫార్మ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవడానికి ప్రభుత్వం అన్నిరకాల వసతులు కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, నాణ్యతతో కూడిన విద్యను అందిస్తోంది కాబట్టి గతంలో కంటే నేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో గతంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా డిజిటల్ క్లాస్ రూమ్స్,ఆగ్లంలో భోదన, కంప్యూటర్ శిక్షణ,మరుగుదొడ్లు నిర్మాణం, డ్రింకింగ్ వాటర్ సౌకర్యం మొదలైన అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో అదనపు తరగతి గదులు నిర్మాణం చేయడంతో పాటు పారిశుధ్య నిర్వహణ మున్సిపల్ సిబ్బంది ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు.

**విద్యార్థులకు విద్యుత్ తోనే మంచి భవిష్యత్...**

విద్యార్థులకు విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని కార్పొరేటర్ ఎన్. మధుసూదన్ రెడ్డి అన్నారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్యను పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బచ్చ రాజు,మధుసూదన్ రెడ్డి,ఏంపల్ల అనంత్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, జావీద్ ఖాన్,ప్రధానోపాద్యాయులు సత్యప్రసాద్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్స్ చేస్తున్న ధర్నాకు మద్దతు తెలిపిన పాలకుర్తి శేషగిరిరావు




కీసర (టైమ్‌టుడే) : ఆశ వర్కర్స్ జీతాలు పెంచాలని వారి కష్టానికి తగిన ఫలితం ప్రభుత్వం ఇవ్వాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర గురువారం ఆశ వర్కర్స్ దర్న నిర్వయించారు. ఆశా వర్కర్స్ చేస్తున్న ధర్నాలో పాలకుర్తి శేషుగిరిరావు (బిజెపి మేడ్చల్ బిల్డర్స్ సెల్ కన్వినర్ ) మరియు బిజెపి ఎండోమెంట్ సెల్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాపాక రాంబాబు పాల్గొని వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ప్రభుత్వం వీరికి మంచి సదుపాయంతో పాటు మంచి జీతభాత్యాలు ఇవ్వాలని కోరారు.

## బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తాం : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (టైమ్‌టుడే) : వచ్చే బక్రీద్ పండుగను పురస్కరించుకొని చిల్కానగర్ మైనారిటీ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్ టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు మరియు మైనారిటీ కబరస్థాన అధ్యక్షులు అబ్బు బాయ్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. నమాజ్ కొరకై లైట్స్, స్మశాన వాటిక మరియు పరిసర ప్రాంతం శుభ్రపరిచే విధంగా చూడాలని కోరారు. ఈ సందర్భంగా వెంటనే జిహెచ్ఎంసి ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా చిల్కానగర్ డివిజన్ మైనారిటీ కబ్రస్థాన్లో బక్రీద్ పండుగకు కావాల్సిన ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్ మైనారిటీ నాయకులు మహమూద్, మహమ్మద్ మొదలగువారు పాల్గొన్నారు.